01-09-2020 ఉదయము మురళి ఓంశాంతి బాప్‌దాదా మధువనము

**" మధురమైన పిల్లలారా - మీకు కర్మ-అకర్మ-వికర్మల గుహ్యగతిని వినిపించేందుకు తండ్రి వచ్చారు. ఆత్మ, శరీరము రెండూ పవిత్రమైనప్పుడు కర్మలు అకర్మలుగా అవుతాయి, పతితమైనందున వికర్మలవుతాయి "**

**ప్రశ్న:-** ఆత్మ పై త్రుప్పు ఏర్పడేందుకు కారణమేమి? త్రుప్పు ఏర్పడి ఉంటే దాని గుర్తులేమిటి?

**జవాబు :-** తుప్పు ఏర్పడేందుకు కారణము - వికారాలు. పతితమైనందువల్లనే త్రుప్పు ఏర్పడ్తుంది. ఇప్పటివరకు త్రుప్పు పట్టి ఉంటే వారికి పాత ప్రపంచంపై ఆకర్షణ కలుగుతూ ఉంటుంది. బుద్ధి వికారాల పైకి పోతూ ఉంటుంది, స్మృతిలో ఉండలేరు.

**ఓంశాంతి.** పిల్లలు దీని అర్థం అయితే తెలుసుకున్నారు. ఓంశాంతి అంటూనే మనము ఆత్మలము, ఇక్కడ నివసించేవారము కాదని నిశ్చయమైపోతుంది. మనము శాంతిధామ నివాసులము, మన ఇంట్లో ఉన్నప్పుడు మన స్వధర్మము శాంతి. అయితే ఇక్కడకు వచ్చి పాత్రను అభినయిస్తాము. ఎందుకంటే శరీరముతో కర్మలు చేయవలసి వస్తుంది. కర్మలు రెండు రకాలు. ఒకటి మంచివి, రెండు చెడు కర్మలు. రావణ రాజ్యములో చెడు కర్మలు జరుగుతాయి. రావణ రాజ్యములో అందరి కర్మలు వికర్మలైపోయాయి. వికర్మలు చేయని మనిషి ఒక్కరు కూడా లేరు. సాధు-సన్యాసులు మొదలైనవారు పవిత్రంగా ఉండుట వలన వికర్మలు చేయరని, సన్యసించారని మనుష్యులు భావిస్తారు. వాస్తవానికి పవిత్రులని ఎవరిని అంటారో వారికి బొత్తిగా తెలియదు. మేము పతితులమంటూ పతితపావనుని పిలుస్తారు. వారు వచ్చేంతవరకు ప్రపంచము పావనంగా అవ్వదు. ఇప్పుడిది పాత పతిత ప్రపంచము. అందుకే పావన ప్రపంచాన్ని గుర్తు చేసుకుంటారు. పావన ప్రపంచానికి వెళ్ళినప్పుడు పతిత ప్రపంచాన్ని గుర్తు చేసుకోరు. ఆ ప్రపంచమే వేరు. ప్రతి కొత్త వస్తువు పాతదైపోతుంది కదా! కొత్త ప్రపంచములో ఒక్కటి కూడా పతితంగా ఉండదు. కొత్త ప్రపంచ రచయిత పరమపిత పరమాత్మ. వారే పతితపావనులు. వారి రచన కూడా తప్పకుండా పావనంగా ఉండాలి. పతితము నుండి పావనంగా, పావనము నుండి పతితంగా అవుతూ ఉంటారు. ఈ విషయాలు ప్రపంచములో ఎవ్వరి బుద్ధిలోనూ నిలువవు. కల్ప-కల్పము తండ్రియే వచ్చి అర్థము చేయిస్తారు - పిల్లలైన మీలో కూడా చాలామంది నిశ్చయ బుద్ధి గలవారిగా అయ్యి, మళ్లీ సంశయ బుద్ధి గలవారిగా అవుతారు. మాయ ఒక్కసారిగా మింగేస్తుంది. మీరు మహారథులు కదా! ఉపన్యసించేందుకు మహారథులనే పిలుస్తారు. మహారాజులకు కూడా అర్థము చేయించాలి. మొదట మీరే పావన పూజ్యులుగా ఉండేవారు, ఇప్పుడైతే ఇది పతిత ప్రపంచము. పావన ప్రపంచములో భారతవాసులు మాత్రమే ఉండేవారు. భారతవాసులైన మీరు ఆది సనాతన దేవీ దేవతా ధర్మానికి చెందినవారిగా, డబుల్ కిరీటధారులుగా, సంపూర్ణ నిర్వికారులుగా ఉండేవారు. మహారథులు ఇలా అర్థం చేయించాలి కదా! ఈ నషాతో అర్థము చేయించాలి. భగవానువాచ - కామచితి పై కూర్చున్నందున నల్లగా అయిపోతారు, మళ్లీ జ్ఞానచితి పై కూర్చొని తెల్లగా(పవిత్రంగా) అవుతారు. ఇప్పుడు ఇలా అర్థం చేయించేవారు కామచితిపై కూర్చోలేరు. కాని ఇతరులకు అర్థం చేయిస్తూ చేయిస్తూ కామచితిపై కూర్చొనేవారు కూడా ఉన్నారు. ఈ రోజు

అర్థం చేయిస్తారు, రేపు వికారాల్లో పడిపోతారు. మాయ ఎంత శక్తివంతమైనదో చెప్పలేము. ఇతరులకు అర్థం చేయించేవారే కామచితిపై కూర్చుని, మళ్లీ ఎంత పని జరిగిపోయింది? అని పశ్చాత్తాపపడ్తారు. ఇది మల్ల యుద్ధము కదా! స్త్రీని చూచి ఆకర్షింపబడి ముఖం నల్లగా చేసుకుంటారు. మాయ చాలా బలమైనది. ప్రతిజ్ఞ చేసి మళ్లీ పడిపోతే వందల రెట్లు శిక్ష పడ్తుంది! వారు శూద్రుల సమానంగా పతితులుగా అవుతారు. అమృతము తాగి, బయటికి వెళ్లి ఇతరులను సతాయించి, చెడు పనులు చేశారని గాయనము కూడా ఉంది కదా! చప్పట్లు ఒక్క చేతితో కొట్టరు. రెండు చేతులతోనే మోగిస్తారు. ఇద్దరూ చెడిపోతారు. కాని ఎవరో కొంతమంది మాత్రమే సమాచారమిస్తారు, మరికొంత మంది సిగ్గుతో సమాచారమే ఇవ్వరు. బ్రాహ్మణ కులములో పేరు చెడిపోరాదని భావిస్తారు. యుద్ధంలో ఎవరైనా ఓడిపోతే హాహాకారాలతో “అరే! ఇంత పెద్ద పహిల్వానుని కూడా పడేశాడు” అని అంటారు. అలాంటి ప్రమాదాలే చాలా జరుగుతూ ఉంటాయి. మాయ చెంపదెబ్బ కొడ్తుంది. ఇది చాలా గొప్ప గమ్యం కదా!

సతోప్రధానంగా, పవిత్రంగా ఉన్నవారే కామచితి పై కూర్చున్నందున నల్లగా, తమోప్రధానంగా అయ్యారని పిల్లలైన మీరు తెలియచేస్తారు. రాముడిని కూడా నల్లగా చూపిస్తారు. చాలామంది చిత్రాలను నల్లగా తయారుచేస్తారు. కాని ముఖ్యమైన వారి గురించే అర్థము చేయిస్తారు. ఇక్కడ కూడా రాముని నల్లని చిత్రము ఉంది. నల్లగా ఎందుకు తయారు చేశారని వారిని అడగాలి. ఇది ఈశ్వరునిచే నిర్ణయించబడిందని, ఇది కొనసాగుతూ వస్తూ ఉందని అంటారు. ఇలా ఎందుకవుతుందో, ఎలా అవుతుందో వారికి తెలియదు. ఇప్పుడు మీకు తండ్రి అర్థం చేయిస్తారు - కామచితిపై కూర్చున్నందున పతితంగా, దు:ఖితులుగా, పైసాకు కొరగాకుండా అవుతారు. అది నిర్వికార ప్రపంచము. ఇది వికారీ ప్రపంచము. ఈ విధంగా అర్థము చేయించాలి. ఈ సూర్యవంశీయులు, చంద్రవంశీయులుగా మళ్లీ వైశ్య వంశీయులుగా అవ్వాల్సిందే! వామమార్గములో రావడంతో వారిని, దేవతలని అనలేము. జగన్నాథ మందిరంలో గోపురము పై దేవతల కులాన్ని చూపిస్తారు. దుస్తులు దేవతలవి, చేసే పనులు చాలా అపవిత్రమైనవిగా చూపిస్తారు. తండ్రి ఏ విషయము మీద శ్రద్ధ ఉంచమంటారో దాని పై ధ్యానముంచాలి. మందిరాల్లో సేవకు చాలా అవకాశం ఉంది. శ్రీనాథ ద్వారంలో కూడా అర్థము చేయించవచ్చు. వీరిని నల్లగా ఎందుకు తయారు చేశారని అడగాలి. ఇలా అర్థము చేయించడం చాలా బాగుంటుంది. అది స్వర్ణ యుగం - ఇది ఇనుప యుగము. తుప్పు పడ్తుంది కదా! ఇప్పుడు మీ తుప్పు తొలగిపోతూ ఉంది. స్మృతి చేయకుంటే తుప్పు కూడా తొలగిపోదు. చాలా తుప్పు పట్టి ఉంటే వారు పాత ప్రపంచము వైపు ఆకర్షితులవుతూ ఉంటారు. చాలా ఎక్కువ తుప్పు వికారాల వల్లే పడ్తుంది. దానితోనే పతితంగా అయ్యారు. మా బుద్ధి వికారాల వైపుకు వెళ్లడం లేదు కదా అని స్వయం చెక్ చేసుకోవాలి. మంచి-మంచి ఫస్ట్‌క్లాస్ పిల్లలు కూడా ఫెయిల్ అవుతారు. ఇప్పుడు పిల్లలైన మీకు ఇది అర్థమయింది. ముఖ్యమైన విషయము పవిత్రత. మొదటి నుంచి ఈ విషయము పైనే కలహాలు, గొడవలు నడుస్తూ వచ్చాయి. తండ్రే ఈ యుక్తి రచించారు - మేము జ్ఞానామృతము త్రాగేందుకు వెళ్తున్నామని చెప్పేవారు. జ్ఞానామృతం జ్ఞానసాగరుని వద్ద మాత్రమే ఉంది. శాస్త్రాలు చదవడం వలన ఎవ్వరూ పతితము నుండి పావనంగా అవ్వలేరు. పావనంగా అయి పావన ప్రపంచానికి వెళ్లాలి. ఇక్కడ పావనంగా అయిన తర్వాత ఎక్కడకు వెళ్తాము? ఫలానావారు మోక్షము

పొందారని వారు భావిస్తారు. వాళ్ళకేం తెలుసు? మోక్షము పొంది ఉంటే వారి శ్రాద్ధ కర్మలు మొదలైనవి కూడా చేయవలసిన అవసరం లేదు. ఆత్మకు ఏ కష్టము లేకుండా అంధకారంలో ఎదురు దెబ్బలు తగలరాదని ఇక్కడ జ్యోతి మొదలైనవి వెలిగించి ఉంచుతారు. ఆత్మ అయితే ఒక శరీరము వదిలి వేరొక శరీరము తీసుకుంటుంది. ఇది ఒక్క సెకండు విషయమే. మరి అంధకారము ఎక్కడి నుంచి వచ్చింది? ఈ ఆచారము వస్తూనే ఉంది, మీరు కూడా చేసేవారు, ఇప్పుడలా చేయరు, శరీరమైతే మట్టిలో కలిసిపోతుందని మీకు తెలుసు. అక్కడ ఇలాంటి ఆచారాలు-పద్ధతులు ఉండవు. ఈ రోజుల్లో రిద్ధి-సిద్ధులలో(క్షుద్ర శక్తులలో) ఏమీ లేదు. ఎవరికైనా రెక్కలు వచ్చి ఎగురుతున్నారనుకోండి - ఏమవుతుంది? దాని వలన లాభమేమి? తండ్రి అంటున్నారు - నన్ను స్మృతి చేస్తే వికర్మలు వినాశనమవుతాయి. ఇది యోగాగ్ని! దీని ద్వారా పతితుల నుండి పావనంగా అవుతారు. జ్ఞానంతో ధనము లభిస్తుంది. యోగముతో సదా ఆరోగ్యంగా, పవిత్రంగా, జ్ఞానముతో సదా ధనవంతులుగా అవుతారు. యోగులు సదా దీర్ఘాయువు కలిగి ఉంటారు. భోగులకు అల్పాయువు ఉంటుంది. కృష్ణుని యోగీశ్వరుడని అంటారు. ఈశ్వరుని స్మృతితో కృష్ణునిగా అయ్యాడు. అతనిని స్వర్గంలో యోగీశ్వరుడని అనరు. అతను రాకుమారుడు! గత జన్మలో చేసిన కర్మల వలన ఇలా తయారయ్యాడు. కర్మ-అకర్మ-వికర్మల గతి గురించి కూడా తండ్రి అర్థము చేయించారు. అర్ధకల్పము రామరాజ్యము - అర్ధకల్పము రావణరాజ్యము. వికారాలకు వశమవ్వడం అన్నిటికంటే పెద్ద పాపము. అందరూ సోదరీ-సోదరులు కదా! ఆత్మలన్నీ భాయి-భాయి(సోదరులు). భగవంతుని సంతానంగా అయి నేర(తప్పుడు) కర్మలెలా చేస్తారు! మనము బి.కె.లము, వికారాల జోలికి వెళ్లరాదు. ఈ యుక్తి ద్వారానే పవిత్రంగా ఉండగలరు. ఇప్పుడు రావణ రాజ్యము సమాప్తమవుతుందని మీకు తెలుసు. ఆ తర్వాత ఆత్మలన్నీ పవిత్రంగా అవుతాయి. దీనినే ఇంటింటిలో ప్రకాశమని అంటారు. మీ జ్యోతి ఇప్పుడు వెలిగి ఉంది. జ్ఞాన మూడవ నేత్రం లభించింది. సత్యయుగంలో అందరూ పవిత్రంగానే ఉంటారు. ఇది కూడా ఇప్పుడు పిల్లలైన మీరు అర్థం చేసుకున్నారు. ఇతరులకు అర్థం చేయించేందుకు పిల్లలలో శక్తి నంబరువారుగా ఉంటుంది. నంబరువారుగా స్మృతిలో ఉంటారు. రాజధాని ఎలా స్థాపనవుతుందో ఎవరి బుద్ధిలోనూ ఉండదు. మీరు సైన్యం కదా! మనము స్మృతిబలంతో పవిత్రంగా అయి రాజా-రాణులుగా అవుతున్నామని మీకు తెలుసు. మరుసటి జన్మలో 'గోల్డెన్ స్పూన్ ఇన్ మౌత్(Golden Spoon In The Mouth)'గా అంటే ధనవంతుల ఇంటిలో జన్మిస్తారు. పెద్ద పరీక్షలు పాస్ అయ్యేవారికి, పదవులు కూడా పెద్దవి లభిస్తాయి. తేడా ఉంటుంది కదా! ఎంత మంచి చదువో అంత సుఖము! ఈ చదువు భగవంతుడే చదివిస్తున్నారు, ఈ నషా ఎక్కి ఉండాలి కదా! మీకు చాలా శక్తివంతమైన సామాగ్రి లభిస్తుంది. భగవంతుడు తప్ప ఇలాంటి భగవాన్ - భగవతీలుగా ఎవరు తయారు చేయగలరు? ఇప్పుడు మీరు పతితుల నుండి పావనంగా అయ్యి, జన్మ-జన్మాంతరాలకు సుఖంగా అవుతారు. ఉన్నతపదవి పొందుతారు. చదువుతూ చదువుతూ మళ్లీ మురికిగా అవుతారు. దేహ అభిమానం కారణంగా మళ్లీ జ్ఞాన మూడవ నేత్రం మూసుకుపోతుంది. మాయ చాలా శక్తివంతమైనది. తండ్రి స్వయంగా చెప్తున్నారు - ఇందులో చాలా శ్రమ ఉంది, బ్రహ్మ తనువులో వచ్చి నేను ఎంత శ్రమిస్తున్నాను! కాని శివబాబా వచ్చి చదివిస్తున్నారని అర్థము చేసుకోకుండా ఈ విషయం మేము ఒప్పుకోము, ఇదంతా టక్కరితనం అని అంటారు. రాజ్యస్థాపన అయితే తప్పకుండా జరుగుతుంది. సత్యమైన నావ ఊగుతుంది కాని మునగదు అని

అంటారు కదా. ఎన్నో విఘ్నాలు వస్తాయి. అచ్ఛా!

**మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.**

**ధారణ కొరకు ముఖ్య సారము :-**

1. యోగాగ్నితో వికారాల తుప్పును వదిలించుకోవాలి. బుద్ధి వికారాల వైపు వెళ్ళడం లేదు కదా! అని స్వయాన్ని చెక్ చేసుకోవాలి.
2. నిశ్చయబుద్ధి గలవారిగా అయిన తర్వాత మళ్ళీ ఏ విషయములోనూ సంశయం రాకూడదు. వికారాల నుండి తప్పించుకునేందుకు ఏ పని చేసినా స్వధర్మములో స్థితమై తండ్రి స్మృతిలో చేయాలి.

## వరదానము :- " సర్వ ప్రాప్తుల అనుభవం ద్వారా శక్తిశాలిగా అయ్యే సదా సఫలతామూర్త్ భవ "

ఎవరైతే సర్వ ప్రాప్తుల అనుభవీమూర్తులుగా ఉంటారో, వారే శక్తిశాలురు. ఇటువంటి శక్తిశాలురు, సర్వ ప్రాప్తుల అనుభవీ మూర్తులే సఫలతా మూర్తులుగా అవ్వగలరు ఎందుకంటే ఇప్పుడు సుఖ-శాంతులనిచ్చే మాస్టర్ దాతలు ఎక్కడ ఉన్నారని ఆత్మలందరు వెతుకుతారు. కనుక మీ వద్ద సర్వ శక్తుల స్టాకు ఉన్నప్పుడే అందరినీ తృప్తిపరచగలరు. ఎలాగైతే ఈ రోజులలో ఒకే స్టోరు నుండి అన్ని వస్తువులు లభిస్తాయో అలా మీరు కూడా తయారవ్వాలి. మా వద్ద సహనశక్తి ఉంది, ఎదుర్కొనే శక్తి లేదని అనరాదు. సర్వశక్తుల స్టాకు ఉండాలి. అప్పుడే సఫలతామూర్తులుగా అవ్వగలరు.

## స్లోగన్:- " మర్యాదలే బ్రాహ్మణ జీవితానికి పునాది (కదా). అడుగుపై అడుగు ఉంచడం అనగా గమ్యానికి సమీపంగా చేరడం. "

## పురుషార్థము మరియు ప్రాలబ్ధములతో చేయబడిన అనాది డ్రామా

**మాతేశ్వరి :-** పురుషార్థము మరియు ప్రాలబ్ధము రెండు విషయాలు. పురుషార్థంతో ప్రాలబ్ధము తయారవుతుంది. ఈ అనాది సృష్టిచక్రము తిరుగుతూ ఉంటుంది. ఆది సనాతన భారతవాసులు ఎవరైతే పూజ్యులుగా ఉండేవారో వారే మళ్ళీ పూజారులుగా అయ్యారు. మళ్ళీ ఆ పూజారులే పురుషార్థం చేసి పూజ్యులుగా అవుతారు. ఈ ఎక్కడం, దిగడం గల అనాది డ్రామా ఆట తయారైన డ్రామా.

**జిజ్ఞాసువు :-** మాతేశ్వరీ, ఇది ఇలా తయారైన డ్రామా అయినప్పుడు మళ్ళీ పైకి ఎక్కాలంటే తమంతకు తామే ఎక్కుతారు కదా. మరి పురుషార్థము చేసినందున లాభమేముంది? ఎవరైతే ఎక్కుతారో వారే మళ్ళీ దిగుతారు కనుక ఇంత పురుషార్థము ఎందుకు చేయాలి? మాతేశ్వరీ, మీరు ఈ డ్రామా

ఉన్నది ఉన్నట్లే రిపీట్ అవుతుందని చెప్తున్నారు కనుక సర్వశక్తివంతులైన పరమాత్మ సదా ఇటువంటి ఆటను చూచి అలసిపోరా? ఉదాహరణానికి నాలుగు ఋతువులలో చల్లదనము, ఉష్ణము మొదలైన తేడాలుంటాయి కదా అలా ఈ ఆటలో తేడాలుండవా ?

**మాతేశ్వరి :-** ఇదే కదా ఈ డ్రామాలోని ప్రత్యేకత. ఉన్నదున్నట్లు రిపీట్ అవుతుంది. అంతేకాక ఈ డ్రామాలో మరొక ప్రత్యేకత ఉంది. అదేమంటే అది రిపీట్ అవుతున్నా నిత్య నూతనమని అనిపిస్తుంది. మొదట మాకు కూడా ఈ శిక్షణ లేదు కాని జ్ఞానము లభించినప్పుడు సెకండు తర్వాత సెకండు ఏదైతే నడుస్తూ ఉందో భలే ఉన్నదున్నట్లు కల్పక్రితము వలె జరిగినా, సాక్షిగా భావించి చూస్తే నిత్య నూతనంగా భావిస్తారు. ఇప్పుడు సుఖ-దు:ఖాలు రెండిటి పరిచయం లభించింది. అందువలన ఫెయిల్ అవ్వాల్సే ఉంటే అసలు ఎందుకు చదవాలి అని అనుకోరాదు. అలాగైతే ఒకవేళ భోజనం లభించాల్సి ఉంటే దానంతకదే లభిస్తుందని భావించి, అందుకు పురుషార్థం చేయకుండా ఉండాలి. కాని ఇంత కష్టపడి ఎందుకు సంపాదిస్తారు? ఇప్పుడు ఎక్కేకళ జరిగే సమయం వచ్చింది, అదే దేవతా వంశం స్థాపన అవుతూ ఉంది కనుక ఇప్పుడే ఆ సుఖము తీసుకోరాదు. ఉదాహరణానికి ఇప్పుడు ఎవరైనా జడ్జిగా అవ్వాలనుకుంటే అందుకు పురుషార్థము చేసినప్పుడే కదా ఆ డిగ్రీ(పదవి) లభించేది. ఒకవేళ అందులో ఫెయిల్ అయితే పడిన శ్రమ అంతా వృథా అయిపోతుంది. అయితే ఈ అవినాశి జ్ఞానంలో అలా జరగదు, ఈ అవినాశి జ్ఞానం కొంచెం కూడా వినాశనమవ్వదు. అంత పురుషార్థం చేసి దైవీ రాయల్ వంశంలో రాకున్నా, తక్కువ పురుషార్థం చేసి ఉన్నా ఆ సత్యయుగ దైవీ ప్రజలలోకి రాగలరు. అయితే పురుషార్థం తప్పకుండా చేయాలి. ఎందుకంటే పురుషార్థం ద్వారానే ప్రాలబ్ధము తయారవుతుంది. బలిహారమంతా పురుషార్థముదే అని మహిమ చేయబడింది.

## ఈ ఈశ్వరీయ జ్ఞానము సర్వ మనుష్యాత్మలకు ఉపయోగపడ్తుంది

మొట్టమొదట మీరు ఒక ముఖ్యమైన పాయింటును బుద్ధిలో తప్పకుండా ఉంచుకోవాలి. ఈ మనుష్య సృష్టి అనే వృక్షానికి బీజరూపుడు పరమాత్మ అయినప్పుడు, ఆ పరమాత్మ ద్వారా ఏ జ్ఞానమైతే ప్రాప్తిస్తూ ఉందో ఆ జ్ఞానము మనుష్యాత్మలందరికి అవసరమే. ఈ జ్ఞానము తీసుకునేందుకు అన్ని ధర్మాల వారికి అధికారముంది. ఒక్కొక్క ధర్మానికి ఒక్కొక్క జ్ఞానము, ఒక్కొక్క శాస్త్రము ఉంటుంది. అలాగే ఎవరి మతము వారిదే, ఎవరి సంస్కారము వారిదే. కాని ఈ జ్ఞానము అందరికి పనికొస్తుంది. భలే వారు ఈ జ్ఞానము తీసుకోలేకపోయినా మన ధర్మము(వంశము)లోకి రాకపోయినా వారు అందరికి తండ్రి అయినందున వారితో యోగము జోడించినందున తప్పకుండా పవిత్రంగా అవుతారు. ఈ పవిత్రత కారణంగా తమ ధర్మము(సెక్షన్)లోనే పదవి తప్పకుండా పొందుతారు. ఎందుకంటే యోగాన్ని మనుష్యులందరు అంగీకరిస్తారు. చాలామంది మనుష్యులు మాకు కూడా ముక్తి కావాలని అంటారు. అయితే శిక్షల నుండి విడుదల అయి ముక్తమయ్యే శక్తి కూడా ఈ యోగం ద్వారా లభించగలదు. అచ్ఛా. ఓంశాంతి.